క్లుప్తంగా

ఆర్‌అండ్‌బీ డీఈఈగా వంశీ వీరేందర్


వంశీ వీరేందర్

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌అండ్‌బీ డీఈఈగా వంశీ వీరేందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాల్వంచ ఆర్ అండ్‌బీ జేఈగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఈఈ తానేశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ

వైరారూరల్: వైరాలోని రైతులు వేదికలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో నిర్వహించిన పనులపై సోమవారం అడిషనల్ పీడీ శిరీష ఆధ్వర్యంలో 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో ఏప్రిల్ 2024 – మార్చి 2025 మధ్య కాలంలో చేసిన పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడీ రామకృష్ణ, ఎంపీడీఓ సక్రియ, ఈజీఎస్ ఏపీఓ అనురాధ, ఈజీఎస్ ఎస్సీ కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పత్తి రైతులపై పన్ను దెబ్బ

ఏన్కూరు: పత్తిరైతులపై పన్ను దెబ్బపడిందని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన రైతు సదస్సులో ఆయన మాట్లాడారు.

'చదువుల జాతర'పై అవగాహన

సత్తుపల్లి(కల్లూరు): చదువుల జాతర కార్యక్రమంలో భాగంగా స్థానిక విజ్ఞాన్ విద్యాలయంలో సోమవారం డిస్ట్రిక్ కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీ చంద్రశేఖర్, ఎంఈఓ పత్తిపాటి నివేదిత, కల్లూరు విజ్ఞాన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ కోట పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మండలం గ్రామీణ వైద్యుల సహాయక సంఘానికి ప్రభుత్వం కమ్యూనిటిహాల్ మంజూరు చేయాలని ఆ సంఘం బాధ్యులు సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు ఎంఏ రహీం, అలీ, రంగారావు, విష్ణువర్ధన్‌రావు, ప్రసాద్, నరేంద్ర, కరుణకుమార్, మేకల నర్సింహారావు, వెంకటేశ్వర్లు, జయరాజు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

ముదిగొండ: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ.. సీపీఎం నాయకులు నిరసన చేపట్టి, అనంతరం తహసీల్‌లో సీనియర్ అసిస్టెంట్ విజలక్ష్మికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు దామోదర్, నాగేశ్వరరావు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫాగింగ్.. పరేషాన్


వైరా 5వ వార్డులో ఆయిల్ బాల్స్ వేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు (ఫైల్)


జనవాసాల మధ్య నిలిచి ఉన్న వర్షపు నీరు


ఫాగింగ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మున్సిపాలిటీల్లో యంత్రాల కొరత
- లోపిస్తున్న పారిశుధ్యం
- వృద్ధి చెందుతున్న దోమలు
- జనావాసాల్లో స్వైరవిహారం
- ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

మున్సిపాలిటీలు	వార్డులు	ఫాగింగ్ మిషన్లు	పనిచేస్తున్నవి
వైరా	20	04	01
మధిర	22	06	02
సత్తుపల్లి	23	08	04

వైరా: జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీల్లో పారిశుద్ధ్యం నిర్వహణ మెరుగుపర్చాలని, దోమలు, ఈగలు, క్రిమికీటకాల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని, నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వదలాలని కలెక్టర్ జిల్లా అధికారులకు తరచూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. అయినా, కొందరు అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా వైరాలో అవసరం మేరకు ఫాగింగ్ యంత్రాలు లేక దోమల నివారణ సాధ్యం కావడం లేదు.

పని చేయని య్రంతాలు...

● వైరా 20 వార్డుల్లో విస్తరించి ఉంది. శివారు గ్రామాలు 5 ఉన్నాయి. 4 ఫాగింగ్ యాంత్రాలు ఉన్నాయి. ఇందులో రెండు సరిగా పనిచేయడం లేదు. రోజుకు ఒక వార్డులో ఫాగింగ్ చేస్తే మరో వార్డులో ఫాగింగ్ చేసేందుకు కనీసం వారం రోజుల సమయం పడుతుంది. ఇటీవల రెండు మరమ్మతులకు గురి కాగా వాటిని రిపేరు కూడా చేయించకపోవడంతో ఫాగింగ్ చేయడానికి ఇబ్బందిగా మారుతుంది. ఓ వైపు వర్షపు నీరు నిలిచి ఉండగా దోమలు స్వైర విహారం చేస్తున్నాయి.

● మధిరలో 21 వార్డులు ఉన్నాయి. 6 ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉండాల్సి ఉండగా రెండు పని చేయడం లేదు. మిగిలినవి పూర్తి స్థాయిలో చేయడం లేదు. అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయలేకపోతున్నారు.

● సత్తుపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులు ఉండగా, 8 ఫాగింగ్ యంత్రాలు ఉన్నాయి. వీటి సాయంతో అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయడం సాధ్యం కావడం లేదు. ప్రతి రోజు ఫాగింగ్ చేయాలన్నా పెరిగిన జనభాకు అనుగుణంగా ఫాగింగ్ యంత్రాలు లేకపోవడంతో ఇబ్బందిగా మారింది.

వ్యాధుల వృద్ధి

వర్షాలు తగ్గుముఖం పట్టాయి. వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇందుకు అనుగుణంగానే దోమలు వృద్ధి చెందుతున్నాయి. సూక్ష్మజీవులు, క్రిమికీటకాలు ప్రజలపై యుద్ధం ప్రకటించాయి. సీజనల్ వ్యాధులకు గురిచేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా మూడు మున్సిపాలిటీల పరిధిలోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోజూ 500 మంది అవుట్ పేషెంట్లు, రెండు వందలకు పైగా ఇన్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రత్యేకించి వైరాలో ప్రతి రోజు సుమారు 50 మంది వైరల్ జ్వరాలతో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నట్లు ఇక్కడి వైద్యులు అంటున్నారు.

కొంతలో కొంత ఉపశమనం...

మూడు మున్సిపాలిటీల్లో నీటి నిల్వలపై అధికారులు కొద్దిరోజులుగా ఆయిల్ బాల్స్ వేస్తున్నారు. బయట నుండి తెప్పించిన గంబూషియా చేపలు విడుదల చేస్తున్నారు. దీంతో ప్రజలకు దోమలు, క్రిమికీటకాల నుంచి కొద్దిగా ఉపశమనం లభించినట్లయ్యింది.

ఫాగింగ్ చేస్తున్నారు....



దోమలు, క్రిమికీటకాల నిర్మూలన కోసం మున్సిపల్ ప్రాంతంలో ఫాగింగ్ చేస్తున్నాం. ఇప్పటికే ఉన్నవాటితో 20 వార్డుల్లో ఫాగింగ్ చేస్తున్నాము. మురికివాడలు, నీటినిల్వలు, ఇరుకు కాలనీల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయిస్తున్నాం.

– యు.గురులింగం, మున్సిపల్ కమిషనర్, వైరా

మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న సింగరేణి పీఓ ప్రహ్లాద్

సత్తుపల్లిరూరల్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశాలతో జేవీఆర్ ఓపెన్ కాస్టులో పీఓ ఎన్‌వీఎం ప్రహ్లాద్ సోమవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ ఎస్‌ఎంఓ బి.రాజేశ్వరరావు, మేనేజర్ (ఆపరేషన్స్) జి.కల్యాణ్‌రామ్, యూనియన్ ప్రతినిధులు నర్సింహారావు, రామారావు, రక్షణ అధికారి గోవిందు, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాస్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ కృష్ణకాంత్ పాల్గొన్నారు.

నేడు సత్తుపల్లిలో..


వందనపు సత్యనారాయణ

సత్తుపల్లిటౌన్: వాసవీ, ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యాన సత్తుపల్లి శ్రీకోదండ రామాలయం ప్రాంగణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ, కోచైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ సోమవారం విలేకరులకు తెలిపారు. అదే విధంగా రింగ్‌సెంటర్‌లోని మాధురి మెడికల్స్ వద్ద కూడా పంపిణీ చేయడం జరుగుతుందని నిర్వాహకురాలు మాధురి మధు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష


మాట్లాడుతున్న ఎంపీడీఓ చంద్రశేఖర్

కల్లూరురూరల్: మండలంలోని వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్‌శాఖ, విద్యాశాఖ, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మిషన్ భగీరథ, వైద్య, ఆరోగ్యశాఖ, పశు సంవర్ధక శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన పనులు సకాలంలో పూర్తిచేయాలని ఎంపీడీఓ అధికారులను కోరారు. కార్యక్రమాల అమలులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ పి.వెంకట్, ఏఓ ఎం.రూప, వెటర్నరీ డాక్టర్ మమత, ఏసీడీపీఓ రత్నమ్మ, ఎంపీఈఓ రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

వైరా కమిషనర్‌గా విధుల్లో చేరిన గురులింగం


కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న కమిషనర్ గురులింగం

వైరా: వైరా మున్సిపల్ కమీషనర్‌గా యు.గురులింగం విధుల్లో చేరారు. నందికొండ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆయనను వైరాకు బదిలీ చేయగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజను మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా, నాలుగు రోజులుగా కమిషనర్ల బదిలీపై ఉత్కంఠ కొనసాగింది. ఇక్కడి కమిషనర్ చింతల వేణును నందికొండకు, అక్కడి నుంచి గురులింగంను వైరాకు బదిలీ చేశారు. అయితే, మూడు రోజుల క్రితమే గురులింగం వైరాకు రాగా.. కొందరు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కలవడంతో వేణునే కొనసాగించాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. మళ్లీ ఏమైందో కానీ గురులింగం సోమవారం విధుల్లో చేరడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ కృషి చేస్తానని, ప్రజలు సమస్యలపై నేరుగా తనకు ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.

ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు


చింతకాని: స్టాక్ రిజిస్టర్లు పరిశీలిస్తున్న మధిర ఏడీఏ విజయ్ చంద్ర

చింతకాని: ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవని మధిర ఏడీఏ విజయ్ చంద్ర హెచ్చరించారు. సోమవారం మండలంలోని నాగులవంచ, చింతకాని, నాగిలిగొండ, పాతర్లపాడు గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, ఇన్వాయిస్‌లు, సేల్ రిజిస్టర్లను పరిశీలించి మాట్లాడారు. రైతులు అవసరానికి మించి ఎరువులను తీసుకోవద్దన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మానస, వ్యవసాయ విస్తర్ణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

విప్పలమడక సొసైటీ గోదాములో..

వైరారూరల్: మండలంలోని విప్పలమడక సొసైటీ గోదాముకు సోమవారం 10 టన్నుల యూరియాను దిగుమతి చేయగా ఏడీఏ తుమ్మపల్లి కరుణశ్రీ, ఏఓ మయాన్ మంజుఖాన్ పరిశీలించారు. యూరియా కొనుగోలు చేసే రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను ఏఈఓలకు అందజేసి యూరియా కొనుగోలు చేయాల్సిందిగా సూచించారు. ఏఈఓ వెంపటి కీర్తి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.25వైరా102 వైరారూరల్: యూరియా నిల్వలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

అనుమతి తప్పని సరి


మాట్లాడుతున్న ఎస్సై సూరజ్

కొణిజర్ల: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు నిర్వాహకులు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్సై జి.సూరజ్ తెలిపారు. సోమవారం వైరా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నిర్వాహకులు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకొని.. పోలీసులు అనుమతి వచ్చాకే మండపాలు ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

వేంసూరు: ఈ నెల 30, 31 తేదీల్లో మహబూబ్ నగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు మండల పరిధిలోని అడసర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కోలా గోపాలకృష్ణ ఎంపికైనట్లు పీడీ జబ్బురు రాఘవ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం శ్రీలం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఈ నెల 30న మందకృష్ణ రాక

మధిర: దళితుల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్‌లు పార్శపు ఏనూక మాదిగ, కూరపాటి సురేష్ మాదిగ తెలిపారు. సోమవారం మాటూరు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30న బోనకల్ మండల కేంద్రంలో జరిగే మందకృష్ణ మాదిగ బహిరంగ సభకు.. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, మందా కృష్ణ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. దాసు, స్వామి, ఎస్ కే రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను కల్లూరులోనే కొనసాగించాలి

సత్తుపల్లి(కల్లూరు): గిరిజన ఆశ్రమ పాఠశాలను కల్లూరు మండల కేంద్రంలోనే కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు విడివిడిగా ఆందోళనలు చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్‌లు మాట్లాడుతూ.. గిరిజన పాఠశాలను కల్లూరులో కొనసాగించకుండా సత్తుపల్లికి తరలించే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని, పాఠశాలలో సుమారు 100మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా, ఫుడ్ పాయిజన్‌కు గల కారణాలు తెలుసుకోకుండా సత్తుపల్లికి తరలించే ప్రయత్నం ఏంటని ప్రశ్నించారు. ప్రయత్నం మానుకోకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించగా.. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భద్రాచలంలో ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు బెజవాడ సాయి గణేష్, శేషు, వెంకటలక్ష్మి, సత్య, బాలాజి, భాను, పార్వతి, కార్తీక్, సీపీఎం, ఏఐఎస్ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత రానివ్వొద్దు..

వరితో పాటు పత్తి, మిరప వంటి మెట్ట పైరులు సాగవుతున్నందున రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రైతులు యూరియా కోసం దుకాణాలు, సొసైటీల ఎదుట క్యూ లైన్ కడుతున్నారని తెలిపారు. యూరియాపై సీలింగ్ విధించడం ఏంటని ప్రశ్నించారు. రైతులకు వ్యవసాయ సీజన్ పూర్తయ్యే వరకు యూరియా అందించాలని రైతులు కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


మధిర: తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు


సత్తుపల్లి: తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు


చింతకాని: తహసీల్ ఎదుట..


కొణిజర్ల: తహసీల్దార్ అరుణకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పెండింగ్ కమీషన్ ఇవ్వాలని రేషన్ డీలర్ల ధర్నా..

పెండింగ్‌లో ఉన్న 5 నెలల కమీషన్ ఇవ్వాలని రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించి తహసీల్దార్లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఏప్రిల్ నుండి కమీషన్ విడుదల చేయకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. రేషన్ డీలర్ల ఆందోళనకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలిపి.. రాబోయే రోజుల్లో రేషన్ డీలర్ల సమస్యలపై వారు నిర్వహించే పోరాటాలకు సీపీఐ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


ఏన్కూరు: తహసీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందిస్తున్న డీలర్లు


తల్లాడ: తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు..


ఎర్రుపాలెం: తహసీల్దార్ ఉషాశారదకు వినతిపత్రం అందిస్తున్న రేషన్ డీలర్లు


చింతకాని: తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డికి..

సంక్షిప్త సమాచారం

సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిరూరల్: జేఎన్‌టీయూ హైదరాబాద్ ఆధ్వర్యాన జూన్‌లో నిర్వహించిన బీటెక్ ద్వితీయ సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. వివిధ విభాగాల్లో శ్రీరాముల మహిమాజ్యోతి, దూబగుంట్ల దుర్గాభవాని, దూది గోవర్ధన్ చక్రవర్తి, రాజవరపు ఇందుకీర్తి, నీలం రవిత్రేని, సరికొండ లోహిత, కిష్టం రుక్మిణీదేవి, ఒగిరాల శిరీష, చల్లపనేని నందిని, వేముల విజయ, షేక్ షబానా, బొల్లా సాయిధృతి, మల్లెల్లి సాయిహర్షిత, దేవళ్ల ప్రేమ్‌చంద్, బచ్చలి నవీన్, వాంకుడోత్ జస్వంత్, జక్కంపూడి ఉమామహేశ్వరరావు, నాగళ్ల అజయ్ కుమార్, కోటా ప్రవీణ్, కాకాటి కల్యాణ్, ధర్మరాజుల భరత్ ఉత్తమ ఎస్ జీపీఏ సాధించారని పేర్కొన్నారు. వీరిని ప్రిన్సిపాల్‌తో పాటు సెక్రటరీ, కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వీ.రామచంద్రరావు, అధ్యాపకులు అభినందించారు.

నివాళి..

చింతకాని: మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సభను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పాల్గొని సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీంద్రబాబు, మల్లికార్జున్‌రావు, రవి, మండల కార్యదర్శి గోపాలరావు, సహాయ కార్యదర్శులు మహేష్, శ్రీను, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షుడు వెంగళరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేకల నారాయణకు..

కల్లూరురూరల్: మండలంలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా సీపీఎం నాయకులు తాతా భాస్కర్ రావు, డివిజన్ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, తన్నీరు కృష్ణార్జున్‌రావు, మండల శాఖ కార్యదర్శి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీపీఎం నాయకులు నారాయణకు ఘనంగా నివాళులర్పించారు.

కుక్కల స్వైరవిహారం

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు అంబారుపేట గ్రామంలో కుక్కల స్వైరవిహారంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా స్థానిక ఎస్సీ కాలనీ చింతచెట్టు వద్ద ఒక కుక్క రైతులను పొలాలకు వెళ్ళనీయకుండా తీవ్ర ఇబ్బంది పెడుతుంది. ఈ సమస్యపై సుమారు 15 రోజులు క్రితం మున్సిపల్ అధికారులకు ప్రజలు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్రీడలు ఐకమత్యానికి ప్రతీక

మధిర: క్రీడలు ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తాయని మధిర మినీ స్టేడియం ఇన్‌చార్జ్ వై.చిన్ని తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సోమవారం మధిర మినీ స్టేడియంలో కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

మంత్రి తుమ్మలకు ఆహ్వానం

సత్తుపల్లి: సత్తుపల్లిలోని జేవీఆర్ పార్కు ఎదురుగా గల శ్రీప్రసన్నగణపతి ఛారిటబుల్ ట్రస్ట్ గణపతి నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆలయ కమిటీ నిర్వాహకులు సోమవారం కలిసి ఆహ్వానించి, సత్కరించారు. శ్రీనివాసరావు, రాము, గాంధీ, నర్సింహారావు, కృష్ణ, ఏకదశమూర్తి పాల్గొన్నారు. అనంతరం మంత్రి తుమ్మల సత్తుపల్లి పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించారు.

ఓవర్ హెడ్ ట్యాంక్ కూల్చివేత

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో శిథిలమైన లక్ష లీటర్ల కెపాసిటీ కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను సోమవారం అధికారులు కూల్చి వేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిందూ, గ్రామ కార్యదర్శి సిద్దిక్ మియా జేసీబీతో ట్యాంక్‌ను కూలగొట్టించారు. ముందుగా పిల్లర్లను పడగొట్టిన తర్వాత పూర్తిగా ధ్వంసం చేశారు.

గిరిజన బాలికలను అభినందించి ఐటీడీఏ పీఓ

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని ఇర్ప సాయి ప్రసన్న మాలుక్యులార్ బయాలజీలో సెంట్రల్ యూనివర్సిటీ (ఏపీ)లో పీజీ సీటు సాధించడంతో సోమవారం విద్యార్థిని ఐటీడీఏ పీఓ బి.రాహుల్ శాలువాతో సత్కరించి అభినందించారు. అదే విధంగా పాఠశాలకు చెందిన ఇర్ప స్వాతి చిత్రలేఖనంలో ప్రతిభ కనబర్చి తాను తీర్చిదిద్దిన చిత్రాలను ఐటీడీఏ పీఓకు చూపించి ఓ చిత్రాన్ని బహుకరించిది. దీంతో పీఓ ఆమెను అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్‌సీఓ అరుణకుమారి, కళాశాల ప్రిన్సిపల్ రజని, వైస్ ప్రిన్సిపల్ నవ్య, కోఆర్డినేటర్లు ఐశ్వర్య, దీప్తి, రజిత తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్

మధిర: తరగతి గదిలోనే దేశ భవిష్యత్ ఉంటుందని దెందుకూరు ప్రాథమిక సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కోట వెంకటకృష్ణ తెలిపారు. దెందుకూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలకు కొమరగిరి శ్రావణ్ కుమార్, బంకా రవి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు టై, బెల్టులు, షూ, గుర్తింపు కార్డులు, జిరాక్స్ ప్రింటర్ తదితర విద్యాసామగ్రిని అందజేశారు. ఎంఈఓ ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్, సొసైటీ డైరెక్టర్ నన్నెబోయిన గంగరాజు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

తల్లాడ: తల్లాడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యాన సోమవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తల్లాడకు చెందిన మునుకూరి అప్పిరెడ్డి కుమార్తె, కుమారుడు (ఎన్‌ఆర్‌ఐలు) సహకారంతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేయగా తహసీల్దార్ వి.సురేష్‌కుమార్, ఎంపీడీఓ సురేష్ బాబు, ఎస్ఐ బి.వెంకటేశ్, పంచాయతీ ఈఓ కృష్ణారావు హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుడిపల్లి నారాయణ, ఎం.జయరాజు, జర్నలిస్టులు డి.అజయ్‌కుమార్, ఎండీ.ముస్తఫా, ఎం.అప్పిరెడ్డి, రోటో, నారాయణరావు, రాంబాబు, శ్రీనివాస్, కరుణాకర్, నరసింహాచారి, సురేష్, యాకోబు, నాగేశ్వర్‌రావు, చిన్న ఏసు, నవీన్, ప్రసాద్, నరేష్, శ్రీనివాసరావు, సైదా పాల్గొన్నారు.

చర్చికి చేతిపంపు వితరణ

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌సీఎం చర్చి సమాధుల దొడ్డిలో రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, సత్య కల్యాణి దంపతులు ఆర్థిక సహకారంతో సోమవారం చేతిపంపు ఏర్పాటు చేశారు. చర్చి ప్రాంతంలో చేతిపంపు లేకపోవడంతో సంఘస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం గమనించిన మాటూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.బి శ్రీనివాసరావు తన తల్లి రాజమ్మ జ్ఞాపకార్థం రూ.70 వేల విలువైన చేతిపంపును వితరణగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎం చర్చి ఫాదర్, సంఘస్తులు, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య వరప్రసాద్, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరాలు పంపిణీ

బోనకల్: మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో దివ్యాంగులకు సోమవారం ఎంఈఓ పుల్లయ్య పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానసిక వైకల్యం కలిగిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేల విలువ చేసే పరికరాలను అందించామన్నారు. మండల ఐఈఆర్‌పీ పుల్లారాణి, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

ఎర్రుపాలెం: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున గ్రామాల్లో అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి ప్రభాకర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు.

రోడ్లు ధ్వంసంపై వినతి

మధిర: మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పేరుతో రోడ్లను ధ్వంసం చేస్తున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమస్యలపై మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ రోడ్డు మధ్యలో తవ్వి అడుగున పైపులు వేశాక.. తిరిగి అదే మట్టితో నింపుతు న్నారని, దీంతో ప్రయాణికుల వాహనాలు ఆ మట్టిలో దిగబడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇకనైనా అధికారులు ఆ గుంతల్లో కంకర, డస్ట్‌తో నింపి ప్రమాదాలను అరికట్టాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. వినతి అందించిన వారిలో శేఖర్ బాబు, వెంకటేశ్వరరావు, పార్వతి, వినయ్ తదితరులు ఉన్నారు.